క్లుప్తంగా

'దొమ్మాటి'కే ఎంపీ టికెట్ కేటాయించాలి

దేవరుప్పుల : ఉన్నత ఉద్యోగాన్ని వదిలి కాంగ్రెస్ పార్టీ బలోపేతం పనిచేస్తున్న దొమ్మాటి సాంబయ్యకు వరంగల్ పార్లమెంటు ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా పార్టీ అధిష్టానం టికెట్ కేటాయించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ మండల అధ్యక్షుడు ఉప్పల సురేష్‌బాబు కోరారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పదవి ఉన్నా లేకున్నా పార్టీ కోసం నిరంతరం శ్రమించే క్రమంలో పలుసార్లు ఎన్నికల్లో నిలిచి ప్రజల్లో గుర్తుంపు తెచ్చుకున్న సాంబయ్యను పార్లమెంటుకు పంపించేందుకు తోడ్పాటు అందించాలన్నారు.

ఇందిరకే టికెట్ ఇవ్వాలి

చిల్పూరు: నియోజకవర్గంలో 10 ఏళ్ల పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీ అభివృద్ధి కోసం పాటుపడిన సింగపురం ఇందిరకు వరంగల్ ఎంపీ టికెట్ ఇవ్వాలని ఎంపీటీసీ పాశం శిరీషసురేష్, మండల నాయకుడు శాగంటి మణిలు పార్టీ నాయకులను కోరారు. మండలంలోని నష్కల్‌లో శుక్రవారం మాట్లాడుతూ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా 2018, 2023లో పోటీ చేసి స్వల్ప మెజార్టీతో ఓడిపోయిందని అన్నారు. ఈసారి వరంగల్ నుంచి ఎంపీ అభ్యర్థిగా అవకాశం ఇస్తే గెలిపించి తీరుతామని అన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

రఘునాథపల్లి: స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శనివారం పలు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు విద్యుత్ ఏఈ రాహుల్ తెలిపారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు రఘునాథపల్లి ఎస్ఎస్, గబ్బెట ఎస్ఎస్, కంచనపల్లి ఎస్ఎస్, నిడిగొండ ఎస్ఎస్‌లోని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందన్నారు. వినియోగదారులు సహకరించాలలని ఏఈ కోరారు.

నర్మెట : నర్మెట విద్యుత్ సబ్‌స్టేషన్‌తో పాటు వెల్దండ సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు చేపట్టనున్నందున శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ నర్సింహ శుక్రవారం తెలిపారు. ఉదయం 9 నుంచి 12 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నందున సబ్‌స్టేషన్ల పరిధిలోని వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

విగ్రహ ఏర్పాటుకు విరాళం



చిల్పూరు: సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం ఏర్పాటుకు చిల్పూరుగుట్ట ఆలయ శాశ్వత దాత పల్లగుట్టకు చెందిన పొట్లపల్లి శ్రీధర్‌రావు రూ.లక్ష విరాళంగా అందజేయడం అభినందనీయమని గౌడ సంఘం నాయకుడు, ఎల్లమ్మ ఆలయ చైర్మన్ మోడెం విజయభాస్కర్ అన్నారు. మండల కేంద్రానికి చెందిన గౌడ సంఘం నాయకులు శుక్రవారం శ్రీధర్‌రావును గౌడ సంఘం నాయకుడు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు ఆధ్వర్యంలో కలిశారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రావు మాట్లాడుతూ తన తండ్రి చక్రధర్‌రావు జ్ఞాపకార్థం రూ. 1,01, 116తో చిల్పూరుగుట్ట ఎల్లమ్మ ఆలయ సమీపంలో విగ్రహం ఏర్పాటుకు విరాళంగా అందించడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో విగ్రహ శిల్పి ప్రభాకర్, నారగోని శ్రీనివాస్, పంతం రాజు, నారగోని రాజు, మాచర్ల ప్రవీణ్, నారగోని రాములు, గొల్లపల్లి విష్ణు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలు

చిల్పూరు: మండలంలోని నష్కల్ గ్రామ బస్‌స్టేజీ సమీపంలో జాతీయ రహదారిపై శుక్రవారం మధ్యాహ్నం ఆటోగూడ్స్‌ను వెనుక నుంచి కారు వేగంగా ఢీకొనడంతో ఆటోడ్రైవర్ దయాకర్‌కు తీవ్రగాయాలయ్యాయి. హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం వనమాలకనపర్తికి చెందిన రాపర్తి దయాకర్ తన గూడ్స్ ఆటోలో బ్రెడ్, స్నాక్స్ వేసుకుని హన్మకొండ నుంచి స్టేషన్‌ఘన్‌పూర్‌కు బయలు దేరాడు. వెనకాలే హన్మకొండ నుంచి హైదరాబాద్‌కు వేగంగా వెళ్తున్న కారు ముందు వెళ్తున్న ఆటోను ఢీకొనడంతో దయాకర్‌కు తీవ్ర గాయాలయ్యాయి., చికిత్స కోసం ఎంజీఎం ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై ముత్యం రాజేందర్ తెలిపారు.

స్కూటీ అందజేత



లింగాలఘణపురం: మండలంలోని వడిచర్లకు చెందిన వికలాంగుడు గండి యాదగిరికి శుక్రవారం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరంగల్‌లోని కార్యాలయంలో మూడుచక్రాల స్కూటీని అందజేశారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ వికలాంగుడినైన తనకు స్కూటీ ఇప్పించేందుకు కృషి చేసిన వికలాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ వాసుదేవరెడ్డి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీపీ జయశ్రీ, జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

రఘునాథపల్లి : శివాలయంలో భక్తుల పూజలు



బచ్చన్నపేట : కొడవటూర్ ఆలయంలో..



జఫర్‌గఢ్ : తిడుగు శివాలయంలో..



పాలకుర్తి : సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో బారులుదీరిన భక్తులు



బచ్చన్నపేట : పూజలు చేస్తున్న ఏసీపీ దామోదర్‌రెడ్డి



హరిహర మహాదేవ శంభోశంకర

- శివనామస్మరణతో మార్మోగిన శివాలయాలు

జనగామ జిల్లా కేంద్రంతో పాటు డివిజన్ కేంద్రమైన స్టేషన్‌ఘన్‌పూర్, నర్మెట, బచ్చన్నపేట, లింగాలఘణపురం, పాలకుర్తి, రఘునాథపల్లి, చిల్పూరు, జఫర్‌గఢ్, దేవరుప్పుల, తరిగొప్పుల, మండలాల్లోని ఆయా గ్రామాల్లోని శివాలయాలు మహాశివరాత్రి సందర్భంగా శుక్రవారం ఓం నమః శివాయ పంచాక్షరిమంత్రాలు, హరిహర మహాదేవ శంభోశంకర శివనామస్మరణలతో మార్మోగాయి. అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని చేపట్టారు. యజ్ఞాలు, ప్రత్యేక పూజలు, హోమం పూజలు చేపట్టారు. శివాలయాల్లో ప్రత్యేకంగా అభిషేకం, అర్చన పూజలను నిర్వహించారు. ఉపవాసాలు, జాగారాలు ఉన్న భక్తులు అత్యంత నియమనిష్టలతో, భక్తి శ్రద్ధలతో పూజలు చేపట్టారు. బచ్చన్నపేట మండలంలోని చిన్నరామన్‌చర్లలోని స్వయంభూ రాజరాజేశ్వరాయంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పూజలు నిర్వహించారు. కొడవటూరులోని శ్రీ సిద్దేశ్వరాలయంలో భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో కొడవటూరుకు చెందిన ఏశబోయిన బాలసిద్దులు సుమారు 1000 మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఉచిత మజ్జిగను కూడా పంపిణీ చేశారు. సిద్దేశ్వరాలయంలో జనగామ ఏసీపీ దామోదర్‌రెడ్డి కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలను నిర్వహిచారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా నర్మెట సీఐ సాయిరమణ, ఎస్సై కంకల సతీష్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

- సాక్షి నెట్‌వర్క్



జనగామ రూరల్ : చీటకోడూర్‌లో శివలింగానికి అభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి



స్టేషన్‌ఘన్‌పూర్ : స్వయంభూ రామలింగేశ్వరస్వామి ఆలయంలో క్యూలో ఉన్న భక్తులు



దోలు విన్యాసాలు చేస్తున్న ఒగ్గు కళాకారులు



పాలకుర్తి : సోమేశ్వరాలయంలో ఎర్రబెల్లి



దేవరుప్పల : పెద్దమడూరు శివాలయంలో మొక్కులు చెల్లించుకుంటున్న మహిళలు



నర్మెట...మచ్చుపహాడ్ శివాలయంలో మొక్కులు చెల్లించి హారతి ఇస్తున్న భక్తులు



చీటకోడూరు పంచకోసు రామలింగేశ్వరాలయంలో..



లింగాలఘణపురం : వీరన్నగుట్ట వద్ద వీరభద్రుడు, భద్రకాళి కల్యాణోత్సవం నిర్వహిస్తున్న పండితులు



చిల్పూరు : పల్లగుట్టలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న శ్రీధర్‌రావు-కిరణ్మయి దంపతులు



బచ్చన్నపేట : బలిహరణ పూజలు చేస్తున్న అర్చకులు

శివలింగ దర్శనానికి బారులు తీరిన భక్తులు





జనగామ రూరల్ : వడ్లకొండలో ఎమ్మెల్యే పూజలు

ఉచిత పరికరాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

పాలకుర్తి: ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పరికరాలతో పాటు ఆర్థికసాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అన్నారు. శుక్రవారం మహిళా శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉచిత సహాయ ఉపకరణాలు, ఆర్థిక పునరావాస పథకం కింద వాహనాలు, చెక్కుల పంపిణీ కార్యక్రమం శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయం ముందు చేపట్టారు. జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి జయంతి, ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జెడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు ఎండీ.మదార్, ఎంపీడీఓ రాముల, కాంగ్రెస్ నాయకులు రాపాక సత్యనారాయణ, గిరగాని కుమారస్వామి పాల్గొన్నారు.



ద్విచక్రవాహనాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

ఎండిపోతున్న పంటలకు నీరందించాలి

జఫర్‌గఢ్ : ఎండిపోతున్న పంటలకు దేవాదుల రిజర్వాయర్ల ద్వారా సాగునీరు అందించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు రాపర్తి సోమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మండలంలోని తిమ్మాపూర్, హిమ్మత్‌నగర్ గ్రామాల్లో నీరు లేక ఎండిపోయిన పంటపొలాలను క్షేత్రస్థాయిలో శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ చెరువు ఆయకట్టు పరిధిలో రైతు సాగుచేసిన వరి పొలాలు నీరు లేక ఎండిపోతున్నాయన్నారు. బోరుబావుల్లో సైతం నీరు అడుగంటి పొలాలకు సరిపడా నీరందని దుస్థితి నెలకొందన్నారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా నీరు రాకపోవడంతో రైతుల ఆశలు ఆవిరయ్యాయన్నారు. ప్రస్తుతం పంట పొలాలు పొట్టదశలో ఉన్నాయన్నారు. ప్రభుత్వం దేవాదుల రిజర్వాయర్ల ద్వారా చెరువులు, కుంటల్లో నీటిని నింపి పంట పొలాలకు సాగునీరు అందించాల్సి ఉండగా ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. కొంత మంది రైతులు గత్యంతరం లేక పంటపొలాలను పశువుల మేతకు పెడుతున్నారన్నారు. కార్యక్రమంలో రైతులు పెండ్లి యాదగిరి, ఎర్ర రవి, సోమన్న, సతీష్, కరుణాకర్, ఎల్లయ్య, పరుశరాములు, మల్లేశం, యాకనాథం, రవి, కొమురయ్య పాల్గొన్నారు.



తిమ్మాపూర్‌లో ఎండిన వరిపొలాన్ని పరిశీలిస్తున్న సోమయ్య

బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి



జనగామ రూరల్ : డీఈ లక్ష్మీనారాయణకు వినతిపత్రం అందజేస్తున్న నాయకు

జనగామ రూరల్: లింగాలఘణపురం మండంలోని వనపర్తికి చెందిన లైన్‌మెన్ వంచ మహేందర్ రెడ్డి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని టీఎస్ యూనైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కే.ఈశ్వర్‌రావు ప్రభుతాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఎంప్లాయిస్ సర్కిల్ సమావేశం ఎం.కుమారస్వామి అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన మహేందర్ కుటుంబం ఇబ్బందుల్లో ఉందని వారి పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. 15 ఏళ్ల నంచి విద్యుత్ సంస్థలో పని చేస్తే అధికారులు కనీసం పలకరించలేదని తండ్రి విలపించాడని అన్నారు. కుటుంబంలో ఒకరి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం డీఈ లక్ష్మీనారాయణరెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వరంగల్ సర్కిల్ కార్యదర్శి ఏ పూర్ణచారి, భగవాన్, రాపర్తి రాజు, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

నర్మెట: మండలంలోని మచ్చుపహాడ్‌కు చెందిన పుప్పాల బ్రహ్మచారి (45) క్యాన్సర్ వ్యాధితో శుక్రవారం మృతి చెందాడు. బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు పెద్ది రాజిరెడ్డి రూ. 5 వేలు, కాంగ్రెస్ ఓబీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఫరీదుల యాదయ్య రూ. 5 వేలు ఆర్థికసాయం అందజేసి బాధితుడి కుటుంబ సభ్యలను పరామర్శించారు. పరామర్శించిన వారిలో మాజీ సర్పంచ్ శివరాజు, రాజు, రాజశేఖర్, చిన్న కుమారస్వామి, జయరాం,రమేష్, ఉన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని శివునిపల్లికి చెందిన వంగ ఎల్లగౌడ్ తాటిచెట్టుపై నుంచి పడి గాయపడి కాజీపేటలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా ఎంపీటీసీ బూర్ల లతా, బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు శంకర్‌ముదిరాజ్ శుక్రవారం పరామర్శించారు. చికిత్స పొందుతున్న అతడిని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి తీసుకెళ్లి ఆర్థికంగా ఆదుకునేలా కృషి చేస్తామన్నారు.

ఇల్లులేని వారికి రూ.5 లక్షలు ఇవ్వాలి

జనగామ రూరల్: మండలంలోని అన్ని గ్రామాల్లో ఇండ్లు లేని పేదలకు ప్రభుత్వం ఇంటి స్థలంతో పాటు నిర్మాణాలకు రూ.5 లక్షలు ఇవ్వాలని సీపీఎం మండల కార్యదర్శి బోడ నరేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కమిటీ సమావేశం జిల్లా పార్టీ కార్యాలయంలో తాండ్ర ఆనందం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలో ప్రధానం పేదలకు ఇంటి స్థలాలు నిర్మాణాలు చేపట్టి ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపేందర్, మీట్యానాయక్, మల్లేష్, రాజు, రాజు, రామసాక్కం పాల్గొన్నారు.

అంబరాన్నంటిన మహిళా దినోత్సవం

జనగామ: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని ఓల్డ్ బీట్ కిట్టీ గ్రూపునకు చెందిన మహిళలు శుక్రవారం జిల్లా కేంద్రంలో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మహిళలు పన్నీరు రాధిక, పావని, దివ్య, అన్నపూర్ణ, కావ్య, సుధ, భాగ్య తదితరుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, మహిళా శక్తిని చాటారు. 'హ్యాపీ ఉమెన్స్ డే' అనే 14 అక్షరాలను చేతిలో పట్టుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆటల పోటీలను నిర్వహించారు.

ఉచిత బస్సు ప్రయాణం చేసిన ఎమ్మెల్యే

పాలకుర్తి టౌన్: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ప్రకటించిన ఉచిత బస్సు ప్రయాణం సదుపాయం ఎంతో మందికి మేలు చేస్తుందని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అన్నారు. శుక్రవారం పాలకుర్తి నుంచి తొర్రూరు వరకు ఎమ్మెల్యే బస్సులో ప్రయాణం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా దినోత్సవ వేడుకల్లో బస్సులో మహిళలతో ప్రయాణించి కాసేపు వారి గురించి సమస్యలు విన్నారు. మహిళల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో పలు స్కీములు అమలు చేయడం జరుగుతుందని అన్నారు.

మహిళలను గౌరవించాలి

బచ్చన్నపేట : నేటి సమాజంలో మహిళలకు సరైన గౌరవం లభించడం లేదని మహిళా శ్రమ, శక్తిని అందరూ గుర్తించాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి సుంచు విజేందర్ అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఐద్వా మండల నాయకురాలు కామిడి చంద్రకళ అధ్యక్షతన మండల సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మహిళలపై ఈ ప్రభుత్వాల హయాంలో అత్యాచారాలు, హత్యలు, లైంగిక వేధింపులు ఎక్కువయ్యాయని అన్నారు. వాటిని ఎదుర్కోవడానికి మహిళలు అందరూ సంఘటితమై ఐక్యంగా ఉద్యమించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు పర్వతం నర్సింహులు, శోభ, పద్మ, ఎల్లయ్య, రవీందర్‌రెడ్డి, భాగ్యలక్ష్మి, మమత, పుష్ప, లలిత, రత్నమ్మ, బుచ్చమ్మ, సిద్దమ్మ పలువురు పాల్గొన్నారు.

మహిళలు సాధికారతను సాధించాలి

రఘునాథపల్లి: మహిళలు ఆత్మవిశ్వాసం, ధైర్యంతో అన్ని రంగాల్లో సాధికారత సాధించాలని లయన్స్ క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి చార్టర్ అధ్యక్షుడు లయన్ మర్కాల యాదిరెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామ పంచాయతీ మహిళా పారిశుద్ధ్య కార్మికులకు, సిబ్బందికిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. శివరాత్రి సందర్భంగా విజన్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీల విజేతలకు ఆయన రూ.15,000 నగదు ప్రోత్సాహం అందజేశారు. సమావేశంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శంకర్‌రెడ్డి, పూర్వ జోన్ చైర్మన్ గంగ్ర శ్రీకాంత్, పూర్వ అధ్యక్షుడు కూరెళ్ల ఉపేందర్, లక్ష్మణ్, అనిల్ కుమార్, రవికుమార్, కృష్ణ, కుమార్, రహీం, అశోక్, రాజు, ప్రవీణ్, నవీన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



జనగామ: ఓల్డ్‌బీట్ కిట్టీ ఆధ్వర్యంలో హ్యాపీ ఉమెన్స్ డే సెలబరేషన్స్



బస్సులో బయలుదేరిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



జనగామ : కేక్ తినిపించుకుంటున్న మహిళలు



రఘునాథపల్లి: సన్మానం పొందిన మహిళా పారిశుద్ధ్య కార్మికులతో యాదిరెడ్డి



జనగామ: కేక్ కట్ చేస్తున్న మహిళలు



బచ్చన్నపేట: మాట్లాడుతున్న విజేందర్

ఎస్సైని కలిసిన ఆటోయూనియన్ నాయకులు

రఘునాథపల్లి: నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై నరేష్‌ను శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆటో యూనియన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు అడ్డూరి శ్రీనివాస్, పేరబోయిన పరశురాములు సహచర సభ్యులతో ఎస్సైకి పుష్పగుచ్ఛాలు అందించి శాలువాలతో అభినందించారు. ఎస్సైని కలిసిన వారిలో యూనియన్ నాయకులు తాళ్లపల్లి మహేందర్, సీహెచ్.సికిందర్, బండి భాస్కర్, వేణు, ఎండీ రబ్బాని తదితరులు ఉన్నారు.



ఎస్సైని సత్కరిస్తున్న ఆటో యూనియన్ నాయకులు

పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం

స్టేషన్‌ఘన్‌పూర్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ ఘన్‌పూర్ నియోజకవర్గ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ ఆధ్వర్యంలో స్టేషన్‌ఘన్‌పూర్, శివునిపల్లి గ్రామపంచాయతీల్లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులను శుక్రవారం శాలు వాలతో సన్మానించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో నర్సులను సన్మానించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్యాట రాజు, ప్రధాన కార్యదర్శి చింతల చరణ్‌తేజ, మండల అధ్యక్షుడు భాస్కుల రాజు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



సన్మానం పొందిన పారిశుద్ధ్య కార్మికులతో బీఎస్పీ నాయకులు